NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2009

**TELUGU FIRST ADDITIONAL LANGUAGE: PAPER I**

Time: 2 hours | 80 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 10 pages.
2. Read the instructions to each question carefully.
3. Answer all questions.
4. All answers must be in Telugu.

---

## SECTION A

## 1-వ భాగము

## గ్రహించుట

1. క్రింద ఇచ్చిన కథను చదివి అర్థంగ్రహించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

### మేకపోతు గాంభీర్యం

(బలహీనులు కూడా బలవంతుల్ని కొన్ని సందర్భాల్లో ఎలా ఎదిరించవచ్చో ఈ పాఠం ద్వారా తెలిసికోవచ్చు.)

ఈ పాఠంలోని కొత్త పదాలు :

గాంభీర్యం, కాపరి, గమనించు, గుహ, నివాసస్థలం, మిలమిలా, వాడి, వింత, ముంగిట, గుబగుబలు, గుప్పిట్లో పెట్టుకొను, బారి, దక్కించుకొను, జంకు, గద్దించు, మృగరాజు, బిడియపడు, తడబడు, ప్రతిజ్ఞ, దీక్ష, మోరగించు, హడలిపోవు, లంకించుకొను, డాబూ-డంబం, దర్పం, ప్రదర్శించు, పలుకుబడి.

* * *

ఒకానొకప్పుడు ఒక మేకల కాపరి ఉండేవాడు. అతనికి చాలా మేకలు ఉన్నాయి. మేతకోసమని ఆ మేకలమందను ప్రతిరోజూ అడవికి తోలుకెళ్తూ ఉండేవాడు. ఒకనాడొక మేకపోతు మందనుండి తప్పించుకొనిపోయింది. ఆ విషయం అతడు గమనించలేదు.



రాత్రి ఐంది. దానికి దారి తెలియలేదు. అటూయిటూ తిరగగా చివరికి ఒక కొండగుహ కనిపించింది. లోపలికి పోయి పడుకొన్నది. ఆ గుహలో నివసించే సింహం కొంత సేపటికి తన నివాస స్థలానికి వచ్చింది.

తన గుహలోపడుకొని వున్న మరో జంతువును సింహం చూసింది. చీకట్లో మేకపోతు కళ్ళు మిలమిలా మెరుస్తున్నాయి. పెద్ద గడ్డమూ, వాడిగా ఉన్న కొమ్ములూ ఉన్న ఆ వింత జంతువును చూడగానే సింహానికి భయం

IEB Copyright © 2009

వేసింది. అలాంటి వింతజంతువును సింహం ముందెన్నడూ చూసి ఉండలేద ఏమి చేయాలో తోచక, సింహం అలాగే గుహ ముంగిట నిలబడింది.

మేకపోతుకు కూడా సింహాన్ని చూడగానే గుండెల్లో గుబగుబ బయలుదేరాయి. భయాన్ని బయటకు కన్పించనీకుండా ప్రాణాల గుప్పెట్లో పెట్టుకొని మేకపోతు అలాగే పడుకొన్నది. సింహం బారినుం



బయటపడి ప్రాణాలు దక్కిం కోవడం ఎలాగ ?అని ఆలోచిస్తూ

తెల్లవారుతుండగా, బయట వచ్చిందిమేకపోతు.సింహంజంకు కనిపెట్టిన మేకపోతు, "నీ వెవరవు అని గద్దించింది. "నేను సింహాన్ని. మృగరాజుని...."అని బిడి పడుతూ చెప్పి 'తమరెవరు అని భయం భయంగా తడబడుతూ అడిగింది సింహం.

" ఓహో !.....నీవేనా సింహానివి....మృగరాజువా ? నా అదృష్ట పండింది.......వేయి ఏనుగులనూ, నూటికి పైగా పులులనూ నేను ఇప్పటివరకు చంపాను తెలుసా ! సింహాన్ని చంపేవరకూ.......ఈ గడ్డం తీయనని ప్రతి చేశాను. ఈనాటితో నా దీక్ష పూర్తైనట్లే......ఇప్పుడు నిన్ను చంపి నా గడ్డ పీడ వదిలించుకొంటాను..........." అంటూ తలను మోరగించి గంభీరం మేకపోతు ముందుకాళ్ళు రెండూ పైకెత్తి ఒక్క దూకు దూకింది. అ చూచిన సింహం హడలిపోయి పరుగు లంకించుకొంది.

బ్రతుకు జీవుడా అనుకొని ఆ మేకపోతు అక్కడి నుండి వెళ్ళి, తర్వా అడవికి వచ్చిన మేకల మందలో కలిసి సాయంకాలానికి ఇంటికి చేరింది.

డాబు-డంబం రాయుళ్ళు ఒట్టి దర్పాన్ని ప్రదర్శించినపు అంతా డాబేనని అనటానికి ఈ పలుకుబడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటా

( శ్రీ పర్వతనేని గంగాధరరావుగారి.రచ

(' సింగినాదం-జీలకర్ర ' -బాలల అకాడమీ వారి ప్రచుర

1.1 ఈ క్రింది పదాలకు అర్థాలు రాయించండి.

1.1.1 కాపరి - కాపలికాసే మనిషి

1.1.2 గమనించు - పరిశీలించి చూచు

1.1.3 నివాసస్థలం - ఉండేచోటు

1.1.4 జంకు - భయం

1.1.5 ముంగిట - ముందుచోటు (5 × 2 = 10)

1.2 ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయించండి.

1.2.1 కాపరి ఏ విషయాన్ని గమనించలేదు ?

1.2.2 మేకపోతు ఆ కారం ఎలా ఉంది ?

1.2.3 సింహానికి భయం ఎందుకు కల్గింది ?

1.2.4 మేకపోతు సింహాన్ని ఏమని గద్దించింది ?

1.2.5 మేకపోతు గాంభీర్యం అనే పలుకుబడిని ఎప్పుడు ఉపయోగిస్తాం ?

1.2.6 మీరెప్పుడైనా దర్పాన్ని ప్రదర్శించారా? ప్రదర్శిస్తే అది ఎలా చేశారో వ్రాయండి. (6)

1.3 ఈ క్రింది పదాలను సొంత వాక్యాల్లో రాయించండి.

1.3.1 మిలమిలామెరియు

1.3.2 భయంవేయు

1.3.3 గుండెల్లో గుబగుబలు

1.3.4 గుప్పిట్లో పెట్టుకొను

1.3.5 దక్కించుకొను (5 × 2 = 10)

IEB Copyright © 2009

1.4 ఈ క్రింది వాక్యాలలోని ఖాళీలను పాఠంలోని పదాలతో పూర్తిచేయండి.

1.4.1 మేత కోసమని మేకలమందను ________ అడవికి తోలుకెళ్తు ఉండేవాడు.

1.4.2 సింహం ________ బయటుపడి పాణాలు దక్కించుకొనుట ఎలాగ ?

1.4.3 సింహం అలాగే గుహ ________ నిలబడింది.

1.4.4 సింహం ________ పరుగు. (4)

**30 marks**

## SECTION B

### 2-వ భాగము

ఈ క్రింది వ్యాసమును చదివి ¼ వంతు చిన్నదిగా చేసి వ్రాయండి.

కనుచీకటి పడుచుండెను. చలిగాలికి జడివాన తోడయ్యెను వాటిని లక్ష్యపెట్టక ఏండ్రొక్లీసు అనునతడు బెదరుచూపులతో మధ్య మధ్య వెనుకకు చూచుచు సమీపమున ఉన్న అడవికి పరుగెత్తుచుండెను. అందు ఒక సింహము తిరుగుచుండును అని ప్రజలు అనుకొనుచుందురు. కనుకనే సింహముమాట ఎట్లున్నను తనను పట్టుకొనవలెనని తరుముకొనివచ్చెడివారు ఆ అడవిలోనికిరారు అని అతని ఆశ.

కొద్దిసేపటిలో అతడు అడవిలో ప్రవేశించెను. ఏండ్రొక్లీసు చాలకాలము బానిసగా జీవించుచుండెను. అతడు ఎంతకష్టపడి పని చేసినను అతని యజమానునకు మెప్పులేదు. కడుపునిండ అన్నము కూడ పెట్టెడివాడుకాడు. ఏండ్రొక్లీసు చినిగిన బట్టలతో చలికాలములో గజ గజలాడినను యజమాని జాలి ఎరుగడు.

తప్పించుకొనిపోయిన బానిస పట్టుపడినచో బ్రతుకుటయే ఉండదు. సింహములకు ఆహారముగ వేసెదరు. ఏండ్రొక్లీసునకు ఇది బాగుగా తెలియును. పాపము కొంతకాలమునకు ఏండ్రొక్లీసు పట్టుపడెను. ·వెంటనే అతనినిరోము నగరమునకు తీసికొనిపోయి సింహమునకు ఆహారము అగునట్లు శిక్షవిధించిరి. ఆ దినములలో రోమను ప్రజలు అట్టి ఘోరమైన మరణశిక్షలను వేడుకగాచూచి ఆనందించెడివారు.

ఏండ్రొక్లీసు మరణమును చూచుటకు వేలకు వేల ప్రజలు రోము నగరపు క్రీడారంగము చుట్టును గుమిగూడిరి. ఆ క్రీడారంగమునకు

ఒక సింహపుబోనును త్రోసికొని వచ్చి దానికి ఎదురుగా ఏండ్రోక్లిసును నిలిపి బోను తలుపు తెరచిరి. అంతట ఆకలితో నక నక లాడుచున్న మృగరాజు ఏండ్రోక్లిసు వైపు దూకెను.

తనకు చావు తప్పదని అనుకొనిన ఏండ్రోక్లిసు కన్నులు మూసికొని భగవంతుని ప్రార్థించుచు నిలచి ఉండెను. ఇంతలో ఎవ్వరును ఊహింపలేని ఒక ఆశ్చర్యము జరిగినది. ఏండ్రోక్లిసును చంపి తినుటకు బదులు సింహము అతని ముందు పెంపుడు కుక్కవలె సాగిలపడినది.

భయముతో సగము చచ్చిన ఏండ్రోక్లిసు ఆశ్చర్యముతో కనులు తెరచి దానిని పరీక్షగా చూచెను. ఆ సింహము అతని పూర్వమిత్రమే! తాను అడవిలోనికి పారిపోయిన రాత్రి ఏండ్రోక్లిసు ఒక గుహలో తల దాచుకొనెను. మరునాటి ఉదయము ఈ సింహమే మూలుగుచు కుంటుచు గుహలోనికి వచ్చెను. ఏండ్రోక్లిసునకు జంతువులమీద ప్రేమ ఎక్కువ. కాలినొప్పితో బాధపడుచు, తన ఎదుట వచ్చి నిలచిన సింహమును చూచినప్పుడు అతనికి భయమునకు బదులు జాలికలిగెను. అంతట అతడు మెల్లగా ఆ సింహముయొక్క కాలు తన ఒడిలో పెట్టుకొని దాని పాదములో విరిగి ఉన్న పెద్ద ముల్లును ఉపాయముగా తీసి గాయమును శుభ్రముచేసి తన చొక్కా చింపి కట్టు కట్టి చాల ప్రేమతో ఆ మృగరాజునకు ఉపచారముచేసెను.

జంతువుల విశ్వాసము ఎంత గాఢమైనదో చూడుడు. ఆనాడు తన గాయమునకు ఉపచారముచేసిన మిత్రుడే ఈనాడు తనకు బలిగా ఈయబడెనని ఆ మృగరాజు గుర్తించెను. తనకు అంతమేలుచేసిన మిత్రుని ఎట్లు చంపగలదు?

అక్కడ గుమిగూడిన ప్రజలందరు ఏండ్రోక్లిసువలన అడవిలో జరిగిన కథ అంతయు విని ఆశ్చర్యపడి మృగరాజును పొగడిరి. ఏండ్రోక్లిసు బానిసతనమును తొలగించిరి. సింహము అతనిని విడిచిపోలేక పోలేక బోనులోనికి పోయెను.

**10 marks**

IEB Copyright © 2009

## SECTION C

### 3-వ భాగము

### వ్యాకరణము

3. సరి అయిన జవాబులు వ్రాయండి.

3.1 ఖాళీలను సరి అయిన **హల్లులతో** పూరించండి:

| | | | | |
|---|---|---|---|---|
| క | గ | 3.1.1. ____ | జ | |
| ట | 3.1.2. ____ | త | ద | న |
| 3.1.3. ____ | బ | మ | | |
| 3.1.4. ____ | ర | ల | వ | |
| స | ష | 3.1.5. ____ | | |

(5)

3.2 ఖాళీలను సరి అయిన **గుణింతలతో** పూరించండి:

| | | | | | |
|---|---|---|---|---|---|
| క | కా | కి | 3.2.1. ____ | కు | కూ |
| 3.2.2. ____ | కే | కై | కొ | 3.2.3. ____ | కౌ |
| మ | 3.2.4. ____ | మి | మీ | ము | మూ |
| మె | మే | మై | మొ | మో | 3.2.5. ____ |

(5)

3.3 ఈ క్రింది పదములకు **బహువచనము** వ్రాయండి

| | |
|---|---|
| రాయి | 3.3.1. ____ |
| సంచి | 3.3.2. ____ |
| కలము | 3.3.3. ____ |
| గుడి | 3.3.4. ____ |
| చేయి | 3.3.5 ____ |

(5)

IEB Copyright © 2009

3.4 క్రియలు : కాలములు

3.4.1 వర్తమాన కాలము :

ఉదా : He is walking = వాడు నడుస్తున్నాడు.

I am walking. 3.4.1.1. ______

It is walking. 3.4.1.2. ______

You (all) are walking. 3.4.1.3 ______

3.4.2 భవిష్యత్కాలము :

ఉదా : She fell. = ఆమె పడింది.

He fell. 3.4.2.1. ______

You fell. 3.4.2.2. ______

They fell. 3.4.2.3 ______ (6)

3.5 క్రింది ఖాళీలను బ్రాకెట్లలోని పదాలలో సరైన దానితో నింపండి :

3.5.1 తోటలోని ______ లో కప్పలు ఉన్నాయి. (బావి, భావి)

3.5.2 అతను చిత్ర ______ లో నేర్పరి. (కల, కళ)

3.5.3 నీటిపై ______ లో ప్రయాణం చేస్తారు. (నవ, నావ)

3.5.4 శ్రీరాముడు ______ లేడిని వెంబడించాడు. (మాయ, మామ)

3.5.5 సహాయపడిన వారికి ______ చెప్పాలి. కృతజ్ఞత )

3.5.6 మైదానంలో ______ మంది పిల్లలు ఆడుతున్నారు. (పంది, పది) (6)

IEB Copyright © 2009

3.6 **సంధులు**

క్రింద ఇచ్చిన పదములను **ఒక పదముగా** వ్రాయండి.

ఉదా: పోయిన + అప్పుడు = పోయినప్పుడు.

3.6.1 విద్యుత్ + జనము = ____________

3.6.2 జగత్ + హితము = ____________

3.6.3 మూక + అంధులు = ____________

3.6.4 శత + ఏకవృద్ధి = ____________

3.6.5 అభి + అంతరము = ____________ (5)

3.7 సరైన క్రియా పదాలతో ఖాళీలను పూరించండి.

3.7.1 మేము నిన్న రాత్రి సినిమా ____________ (చూచు)

3.7.2 పక్షి మధురంగా ____________ (పాడు)

3.7.3 రాణి రేపు ముగ్గులు ____________ (వేయు)

3.7.4 నాన్నగారు ప్రొద్దున్న పనికి ____________ (వెళు) (4 × 2 = 8)

**40 marks**

**Total: 80 marks**

IEB Copyright © 2009